Namasthe Telangana DT- 23/08/17.

## మెట్రో రైలు నిర్మాణ మార్గంలో

# నూతన రోడ్లను వేయాలని వినతి



మెట్రో రైల్ ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డికి విన్నవిస్తున్న ట్రేడర్స్ జేఏసీ చైర్మన్ గోవింద్‌రాఠి, అధ్యక్షుడు కిషన్ యాదవ్ తదితరులు

అబిడ్స్, ఆగస్టు 22 నమస్తే తెలంగాణ : మెట్రో రైలు నిర్మాణ పనులు సాగుతున్న కాచిగూడ ఎక్స్ రోడ్ నుంచి మొదలుకుని బాటా చౌరస్తా వరకు నూతన రోడ్లను నిర్మించాలని ట్రేడర్స్ జేఏసీ చైర్మన్ గోవింద్‌రాఠి, అధ్యక్షుడు కిషన్ యాదవ్ మెట్రో రైలు ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డిని కలిశారు. మెట్రో రైలు కార్యాలయంలో మంగళవారం వారు మాట్లాడుతూ మెట్రో రైలు నిర్మాణ దారిలో రోడ్లు అస్తవ్యస్తంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. ఇందుకు స్పందించిన ఎన్‌వీఎస్ రెడ్డి తక్షణమే పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించడంతో వారు ఎండీకి కృతజ్ఞతలు తెలిపారు.